జ్యోతిష్పథం

# మొదటి అభిప్రాయమే సరైన అభిప్రాయమా?



**(ఫస్ట్ ఇంప్రెషన్ ఈస్ బెస్ట్ ఇంప్రెషన్)**

**- డా॥ ఈ.వి.కె.శివానంద్**

"తొలి ముద్ర వేయడానికి మీకు రెండవ అవకాశం లభించదు" అని బ్రిటిష్ రచయిత ఆండ్రూ గ్రాంట్ అన్నారు. క్రొత్త ఆఫీసులో మీ మొదటి రోజున జాయిన్ అవడానికి బయలుదేరగానే, మీ కారు దారిలోనే పాడైంది. ఇది మిమ్మల్ని ఆఫీసుకి ఆలస్యం చేసింది. ఆపైన, మీ కొత్త అధికారితో మాట్లాడుతున్న సమయంలో మీచేతిలో కాఫీ అతని మీద ఒలికింది. అది చూసి మీ తోటి ఉద్యోగులు మీరు ఈ ఉద్యోగానికి ఎంతమాత్రం సమర్థుడు (ప్రొఫెషనల్) కాదన్న అభిప్రాయాన్ని పొందుతారు. ఆ మొదటి (చెడు) అభిప్రాయం నుండి కోలుకోవడం మీకొక సవాలుగా ఉంటుంది. మన అందరం స్వతహాగా అదే అభిప్రాయానికి వస్తాము. అది మానవ నైజం.

మనస్తత్వశాస్త్రంలో పరిశోధనలు ఒక వ్యక్తి యొక్క లక్షణాలను అతని (లేదా ఆమె) యొక్క మొదటి ప్రవర్తన నుండి గ్రహించడం ద్వారా, అతని పై ఒక శాశ్వత ముద్రను ఏర్పరుచుకుంటాయని భావిస్తున్నారు. కొన్ని సెకన్లలో ఆ వ్యక్తి యొక్క విశ్వసనీయత మరియు సామర్థ్యం గురించి వెంటనే తీర్పు ఇస్తాము.

మొదటి అభిప్రాయం ఆధారంగా, మనము ఆ వ్యక్తి యొక్క భవిష్యత్తు ప్రవర్తనను అంచనా వేస్తాము. అందువల్ల, ఎవరైనా మనతో అలా ప్రవర్తించినట్లయితే, ఆ తరువాతి సమావేశంలో కూడా అదే విధంగా ప్రవర్తిస్తారని మనము ఆశిస్తాము. మనము మన అభిప్రాయాన్ని అంత సులభంగా మార్చము.

మనస్తత్వశాస్త్ర పరిశోధకులు, మన మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి మరియు వారి మీద మన అభిప్రాయాన్ని సవరించడానికి కొన్ని పద్ధతులు కలిగి వున్నాయని కనుగొన్నారు. ఏ వ్యక్తి గురించి అయినా చాలా సానుకూల మరియు ముఖ్య సమాచారాన్ని నేర్చుకోవడం కంటే కొంతమంది ఆ వ్యక్తి గురించి చాలా ప్రతికూల మరియు చెడు అభిప్రాయాన్ని ఏర్పర్చుకోవడం మన మెదడుపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అందువల్ల, మొదటి రోజు ఆలస్యంగా వచ్చిన ఉద్యోగి తన ప్రతిభకు, నైపుణ్యాలకు తక్కువ మార్కులు పొందవచ్చు. కానీ ఇప్పటికీ, ఆ మొదటి (చెడు) అభిప్రాయం నుండి కోలుకోవాలని అతనికి ఆశ ఉంటుంది.

మొదటి అభిప్రాయాన్ని మార్చడానికి వచ్చినప్పుడు, సరైన విధంగా మన వ్యక్తిత్వం యొక్క మంచి వైపు చూపించడం వలన, దానినే ఇతరులు గ్రహించి మిమ్మల్ని ఇష్టపడేలాగున మార్చడం సులభం అవుతుంది. దానికి మీరు సాయంత్రం ఓవర్ టైమ్ తో పనిచేయడం ఆ రోజు ఉదయం ఆలస్యంగా రావడానికి పరిహారం. పనిలో నిజాయితీని ప్రదర్శించండి.

ఇతరులు గ్రహించి మిమ్మల్ని ఇష్టపడేలాగున మార్చడానికి ఎనిమిది సానుకూల చర్యల ద్వారా, ప్రజలు ఇతరుల గురించి తమ అభిప్రాయాన్ని మార్చుకుంటారని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల, మన గురించి వారి అభిప్రాయాన్ని సానుకూలంగా అర్థం చేసుకోవడానికి వారికి అవకాశం ఇవ్వండి. వారి అభిప్రాయాలను గౌరవించండి. మీ ప్రయత్నం మీరు చేయండి. తరచుగా సానుకూల మరియు పరస్పర చర్యల ద్వారా మీరు మీ సామర్థ్యాన్ని ప్రదర్శించడం ఒక్కటే మార్గం–ఇతరుల మనస్సులలో మీ గురించి సానుకూల అభిప్రాయాన్ని ఏర్పరచటానికి సహాయపడుతుంది.

రెండవది, మన మునుపటి తప్పుల, చర్యలను అది జరిగిన సందర్భాన్ని వివరించాలి. ఏదైనా ఒక సందర్భంలో మీ చర్యలను మీరు ఇచ్చే సమాచారాన్ని సరిగ్గా ఇవ్వడం ద్వారా ఒకరిపై మీ మొదటి అభిప్రాయాన్ని మార్చడం సాధ్యమని ఒక అధ్యయనం కనుగొంది. అందువల్ల, వృత్తిపరమైన ప్రవర్తనకు నిజమైన మరియు నిజాయితీ గల కారణాన్ని మనము మొదటి రోజునే పయివాడికి వివరిస్తే, వారికి మీపై ఉన్న అవగాహనను మార్చడానికి ఇది ఉపయోగపడుతుంది. ఎట్టి పరిస్థితిలోనూ క్షమాపణ చెప్పవద్దు. మిమ్మల్ని మీరు కించపరచుకోవద్దు. ఎందుకంటే మీరు క్షమాపణ చెప్పే వ్యక్తి మీకు నిరంతరం భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందో లేదో, ఉందనిపిస్తుంది కానీ చాల సందర్భాలలో ఉండక పోవచ్చు కూడా.

ఎప్పుడు చర్య తీసుకోవాలి మరియు ఎప్పుడు కాదు అనే దాని గురించి మీకు మీరే స్వయంగా తెలుసుకోండి. రెండవ అవకాశం కొన్ని సార్లు సహజంగా సంభవించవచ్చు లేదా రాకపోవచ్చు. మరియు కొన్ని సార్లు మీరు వాటిని పొందడానికి ఏ పని చేయాలి అని తెలుసుకోవడం కూడా ముఖ్యం. ఏ పరిస్థితిలోనైనా, మీరు మీ నిజాయితీతో కూడిన ప్రయత్నాలు చేయండి. సందర్భాలు అవే వస్తాయి.

తరచుగా మీ సామర్థ్యాన్ని ప్రదర్శించడం, ఇతరులకు సహాయపడటంతో, అన్నీ మీకు అనుకూలమవుతాయి.

## డా॥ ఈ.వి.కె.శివానంద్ నూతన సంపాదకుల పరిచయం

శ్రీ ఈ.వి.కె.శివానంద్‌గారు కీ॥శే॥ ఈరంకి రామంగారి తనయులు. శ్రీ రామం గారు అడయారు దివ్యజ్ఞాన సమాజసభ్యులు. శ్రీ శివానంద్‌గారు ఎం.బి.ఎ., ఎం.ఎ.ఆస్ట్రాలజీ, జర్నలిజమ్‌లో పిహెచ్.డి. చేశారు. వీరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో సబ్-ఎడిటర్‌గా పనిచేశారు.

శ్రీ శివానంద్‌గారు ప్రస్తుతం Sr.T.I.A.గా అకౌంట్స్ విభాగంలో, ఈస్ట్‌కోస్ట్ రైల్వే, విశాఖపట్నంలో పని చేస్తున్నారు. వీరి సతీమణి పేరు శ్రీమతి ఈ.ఉమాశ్యామల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఈ.వినీత్ వశిష్ట, ఈ.వరుణ్ మైత్రేయ. శ్రీ శివానంద్ గారు విశాఖపట్నం థియోసాఫికల్ లాడ్జి సభ్యులు. వీరితో పాటుగా వీరి కుటుంబ సభ్యులు కూడా విశాఖపట్నం దివ్యజ్ఞాన సమాజ సభ్యులు.

## మెడిటేషన్

**- జిడ్డు కృష్ణమూర్తి**

ధ్యానం ఒక కదలిక. లోన మరియు వెలుపల తెలియని అంతర్మథనం. అసలు సిసలు ధ్యానం అంటే అందులో నువ్వు నేను లేకపోవడం. నువ్వు చాలా చిన్న లేదా చాలా పెద్ద ప్రతిబింబం నీలో. నీ వెనక లేక ముందు కూడా ఏమి వుండదు. నీకేమీ తెలియదు అందులో వుంటే. అందులో లేనప్పుడు ధ్యానం లో నువ్వు వుంటావు. నేను ధ్యానం చేస్తున్నాను అని నువ్వు అనుకున్నంత సేపూ, ధ్యానానికి నీకు చాలా దూరమున్నట్లే. అది అసలు ధ్యానమే కాదు. నీకు నిద్ర వస్తున్నట్లు లేదా నిద్రలో వున్నట్లు లెక్క. ఎవరికైనా నేను నిద్రపోతున్నాను అని తెలుస్తుందా! నిద్ర నుండి బయటకు వచ్చిన తరువాత ఓహో నేను నిద్ర (ధ్యానన్నుండి) లేచానని నీకు ఎలా తెలుస్తుందో అలాటిదే ధ్యానం. ఇంకా అదికూడా పూర్తి ధ్యానమని చెప్పలేం. (Undefined awareness). అది మన మనుస్సుని దాటి వున్న అలౌకిక స్థితి. పోనీ దానికి ప్రయోజనం ఏదైన వుందా అంటే అదీ లేదు. దాని గురించి ఇంకొకడికి చెప్పలేం- చెప్పినా అర్థమవదు. అది అంతే.

# దివ్యజ్ఞాన దీపిక కవులు, రచయితలకు సూచనలు

1. దివ్యజ్ఞాన దీపిక'కు పంపే రచనలు ఈ అంశాలను గమనించాలని కోరుతున్నాం. మీరు పంపే వ్యాసాలు, కవితలు మొదలైనవి 1 లేదా 2 పేజీలకు మించకుండా ఉండాలి. తక్కువ నిడివి ఉంటే ఎక్కువ వ్యాసాలు ప్రచురించు కోవచ్చు. ఎక్కువ నిడివి ఉన్న వ్యాసాలు ఎడిట్ చేస్తున్నపుడు అభ్యంతరం లేదనీ గ్రహించండి.
2. కవితలను ప్రస్తుతం ప్రచురించడం లేదు.
3. సీరియల్ వ్యాసాలు పంపించవచ్చు. 3, 4 పార్టులలో వస్తాయి. అంతకంటే ఎక్కువ సంచికలలో వేస్తే బాగుండదు.
4. తమ రచనలు అనువాదాలు, అనుసరణలు అయితే ఆ విషయం రిఫరెన్స్ లో ఇవ్వండి. కాపీరైట్ లేదా ఇతర న్యాయ సంబంధ విషయాలకి దీపిక భాధ్యత వహించాలంటే కుదరదు. ఇంటర్నెట్‌లో కూడా పబ్లిష్ అయి వుండరాదు. ఇంటర్నెట్ అనేది ఇంకా కఠిన మైన నిబంధనలు గలది. అది కూడదు కూడా. ప్రచురించే ముందు రాత పూర్వకంగా ఇవ్వవలసి వస్తుంది. దయచేసి గ్రహించండి.
5. రచనలు 2 నెలల ముందు పంపించండి. మాకు కూడా టైమ్ ఇవ్వండి. దయచేసి తొందర పెట్టవద్దు.
6. అందరు రచయితలకు అవకాశం ఇద్దాం. ఇన్ఫ్లూయెన్స్ చేయవద్దని మనవి. వీలైనంతవరకు ఈమెయిల్ లో 'వర్డ్' ఫైల్ గా పంపించండి. ఎడిటింగ్ సులువు అవుతుంది.
7. పోస్టల్ లో లేటు అయితే అది మా భాధ్యత కాదని గ్రహించగలరు.
8. రచయితలు తమ ఫోన్ నెంబరు తప్పని సరిగా పంపించండి. ఫోన్‌లో మాట్లాడితే అభ్యంతరం చెప్పకండి (అవసరం అయితే ఏ టైమ్‌లో మాట్లాడాలో కూడా చెప్పండి).
9. మీరు వీలైనంత వరకు సాయంత్రం 7 నుంచి 8 లోపు వరకు గౌరవ సంపాదకులతో మాట్లాడవచ్చు.
10. మీ సలహాలు, సూచనలు రాతపూర్వకంగా ఇవ్వండి.

**– మీ గౌరవ సంపాదకులు**

అధ్యాయం-1

# మానసిక శరీరం

రచయిత : **ఎ.ఇ.పావెల్**

స్వేచ్ఛానువాదం : **డా॥ పి.ఎల్.ఎన్.ప్రసాద్,**

ఫోన్ నెం. : 9866565863

## సామాన్య వర్ణన

మానవుడి మానసిక శరీరాన్ని దాని విధులను మానవుడి జీవితంలో అది నిర్వహించే పాత్రని, అతడి పరిణామానికి దోహదపడే రీతిని వివరంగా చెప్పబోయే ముందు దాని గురించిన సామాన్య వర్ణనని చెప్పుకోవడం ఉచితం కదా!

ముందుగా ఈ మానసిక శరీరం మానవుడికి వున్న ఒక వాహనం అని గుర్తించాలి. దీని ద్వారానే ఆత్మ మేధా శక్తిని ఆవిష్కరిస్తుంది. దీనిలోనే మనస్సుకి వున్న స్మృతులు, ఊహలు వంటి శక్తులు అభివృద్ధి చెందుతాయి. అనంతర దశలో మానవుడి పరిణామంలో ఇది ఒక ప్రత్యేకమైన ప్రజాశక్తి వాహనంగా మారుతుంది. ఆ స్థితిలో మానవుడు భౌతిక శరీరాలతోపాటు విడిగా ఆ శరీరంలో జీవిస్తూ తన కార్యకలాపాలు కొనసాగించుకోగలుగుతాడు.

మొత్తం మీద చెప్పుకోవాలంటే పరిశోధకుడు ఇది మానవుడి మానసికమైన ఒక పరికరం అని ఆధ్యాత్మిక మనస్తత్వశాస్త్రంలో రెండు భాగాలుగా విభజించబడిందని గుర్తించాలి.

1. మానసిక శరీరం దానిలోని విభాగాలతో సహా అతడి ఆలోచనలకు సంబంధించినది. ఉదాహరణకి ఒక ప్రత్యేకమైన గ్రంథం, గృహం, త్రికోణం మొదలైనవి.

2. కారణశరీరం తన తత్వాలతో సహా రూపరహితమైన ఆలోచనలు.

ఉదాహరణకి సాధారణంగా ఇంట్లో వుండే పుస్తకాలు, త్రికోణాలు అన్నింటిలోను సమానంగా కనిపించే త్రికోణ సిద్ధాంతం. మానసిక శరీరం ఆ విధంగా రూప సహితమైన, రూప రహితమైన ఆలోచనలతో నిండివుంటుంది. గణిత శాస్త్రం నుండి దీనికొక ఉదాహరణ తీసుకోవచ్చు. గణితశాస్త్రం కొన్ని ప్రత్యేకమైన సంఖ్యల గురించి చెప్తుంది. ఇది మనస్సులోని క్రింది విభాగం లేదా రూపస్థాయికి సంబంధించినది. కొన్ని గుర్తుల ద్వారా, ప్రతీకల ద్వారా కొన్ని సంఖ్యలను ఆల్జీబ్రా దీనిని సూచిస్తుంది. ఇది రూప రహితమైన ఊర్ధ్వస్థాయికి సంబంధించినది. ఇది నిజంగా రూప

రహితం. రూపరహితం అని చెప్పుకున్న పదాలు ఒక నిశ్చయమైన రీతిలో కాక, తులనాత్మకంగా చెప్పుకోవడం జరిగింది. ఒక మబ్బు లేదా అగ్నిజ్వాల ఒకే ఆకృతిని ధరించబోయే ముందు రూప రహితం, రూప సహితం కూడా అవుతున్నాయి. చెక్కముక్కలని పెద్దకుప్పగా మరియు దానిని ఇల్లుగా కూడా చూడవచ్చు. ఆ తర్వాత అత్యంత ఆశ్చర్యకరమైన పాక్షికమైన మేధాశక్తి కలిగిన, చైతన్య వంతమైన మానసిక జీవస్వరూపం (Mental Elemental Essence) గురించి మానవుడు ఆలోచించడానికి అది ఉపయోగపడే రీతిని విశ్లేషించడం జరుగుతుంది. మానసిక శరీరం యొక్క ఆకృతి దానిలోని తత్వాల గురించి చెప్పుకోవడం చాలా అవసరం. దానితోపాటు పరిణామంలో వున్న భిన్నమైన స్థితుల్లో వున్న మానవుల మానసిక శరీరాల గురించి కూడా విపులంగా చెప్పుకోవడం జరుగుతుంది.

మన అధ్యయనంలో కామ మనస్సు గురించి అతి విపులంగా విశ్లేషించి తెలుసుకోవడం ప్రధానమైన విషయం. ఏ విధంగా కామం, మనస్సు రెండు సమ్మిళితమై ఉంటాయో చెప్పుకోవాలంటే అదొక పెద్ద చరిత్ర అవుతుంది. మానవుల యొక్క ప్రత్యేకమైన జాతుల గురించి ఒకవైపు, ప్రతి వ్యక్తి గురించి విపులంగా విశేషించి చెప్పుకోవాలి. ఈ రకంగా కామం మనస్సు విడదీయ లేనంతగా వుండడం వలన భిన్నమైన పుస్తకాలు, భిన్నమైన సిద్ధాంతాలు వేరు వేరుగా వ్యాఖ్యానించాయి. అందరికి అర్థంకావడం కోసం మనస్సు రెంటినీ కలిపి ఒకే దేహంగా చాలామంది వ్యాఖ్యా నించారు.

ఆలోచన తన లోకంలో ద్విముఖం గా ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం. ఇది ఆలోచనా తరంగాలను సృష్టిస్తుంది. అనేక సందర్భాల్లో భావచిత్రాలను సృష్టించి ప్రకృతిలోకి పంపిస్తుంది. ఈ రెండు వాటిని సృష్టించిన మానవుడిపై చూపించే ప్రభావాలను ఫలితాలను పరిశీలిస్తేనే మనం భావప్రసారం (Thought - Transference) గురించి తెలుసుకోగలుగుతాము. దీనిని మన సౌకర్యం కోసం చేతనాస్థితి (Conscious), అచేతనాస్థితి (Unconscious) గా భావిద్దాం. చేతనాస్థితిలో మానసిక చికిత్స స్వరూప స్వభావాలను వివరించడం జరుగుతుంది.

భౌతిక శరీరం ఆది నివసించే పరిసరాలు మానసికశరీరం పైన, అది నిర్వహించే కార్యకలాపాలపై ఏ విధంగా ప్రభావాన్ని ఫలితాలను సృష్టిస్తాయో పరిశీలించాలి. అదేవిధంగా మానసిక శరీరం భౌతికశరీరం పైన, అతడి భౌతికపు వస్తువుల పైన ఏ విధమైన ప్రభావాలను సృష్టిస్తుందో కూడా

చూడాలి. ఇదేవిధంగా కామశరీరాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి. అది ఏ విధంగా మానసిక శరీరాన్ని ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలి. తిరిగి మానసిక శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో కూడా పరిశీలించాలి.

ఇప్పుడు మానసిక శరీరం గురించి అది ఏవిధంగా పనిచేస్తుందో దాని విధివిధానాలను తెలుసుకుందాం. భౌతికమైన మెదడు ద్వారా దానిలోని విభాగాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయో శిక్షణ పొందుతాయో పరిశీలించాలి. దీనితోపాటు అది స్వతంత్రంగా ప్రజాశక్తి యొక్క వాహనంగా ఎలా పనిచేస్తుందో అధ్యయనం చేయాలి. ఇది సహజంగా మానసిక శరీరం యొక్క శిక్షణ సాధనకోసం ఏకాగ్రతతో కొనసాగించే కృషికి దారితీస్తుంది. మరోమాటలో చెప్పుకోవాలంటే ఇది మానసిక జీవితాన్ని వివరిస్తుంది. అందులో ధ్యానం, ధారణం చివరికి అలౌకికమైన సమాధిస్థితికి (mystic Consciousness) చేరివున్నాయి.

భౌతికశరీరం యొక్క నిద్రాస్థితిలో మానసిక శరీరం ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఆ తరువాతి కృత్రిమమైన తాత్కాలికమైన మాయావి రూపం అనే మానసిక శరీర విభాగాన్ని గురించి అధ్యయనం చేయడం జరిగింది. భౌతికశరీరం మరణం కామ శరీర మరణం తరువాత మానసికలోకంలో ఏమి జరుగుతుందో మనదృష్టిని ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. దీనికి కొంత సుదీర్ఘమైన అధ్యయనం అవసరం. దీనికోసం మానసిక జీవితంలోని విధి విధానాలని దానిలోని అనేకమైన విశేషాంశాలను సమగ్రంగా అధ్యయనం చేయాలి. మనం సంక్షిప్తంగా మానసిక లోకంలోని నాలుగు తరగతుల్లోని విలక్షణమైన ఉదాహరణలను పరిశీలించాలి. దీనినే Deva Chan అని దివ్యజ్ఞాన సాహిత్యం, heaven అని క్రైస్తవులు, హిందువులు తదితరులు స్వర్గం (దేవలోకం) అని పేర్కొన్నారు.

ఈ విధంగా అధ్యయనం చేసాక మానసిక లోకం యొక్క అస్తిత్వాన్ని అందులోని వాస్తవాలని అవగాహన చేసుకోగలుగుతాము. దీనిని ఒక ప్రత్యేక లోకంగా గుర్తించిన తర్వాత ఇందులో కొనసాగే వాస్తవికమైన జీవితం దాని స్వరూప స్వభావాలను కూడా తెలుసుకోవడం జరుగుతుంది.

ఈ మానసిక జీవితాధ్యయనంలో మనకి ఆలోచన కేంద్రాల (Thought - Centres) విశ్లేషణ తెలుస్తుంది. ఇందులో మనకి చాలా ఆసక్తికరమైన ఎంతో ప్రాధాన్యం కలిగిన విషయాలు వున్నాయి. దీని నుండి మనం కాల సమగ్ర సమాచారనిధి (Akashic Records) గురించి తెలుసుకోగలుగు

తాము. ఇందులోనే యుగయుగాలుగా జరిగిన అద్భుతమైన చారిత్రక విశేషాలు, సంఘటనలు ఒక స్మృతి రూపంలో భద్రపరచబడతాయి. దీనిలో ప్రతి ఒక్క సంఘటన వివరంగా భద్ర పరచబడుతుంది. దీనిని పరిశీలించి అధ్యయనం చేయగల దివ్యదృష్టి కాని ఇతర అర్హతలు కానీ ఉన్నవారికి పరిపూర్ణంగా ప్రత్యక్షమౌతుంది.

తర్వాత అధ్యాయంలో మానసిక లోకంలో నివసించే వారి గురించి వివరించడం జరిగింది. అధో మానసిక లోకంలో (స్వర్గంలో) మానవుడు తన మానసిక శరీరాన్ని విడిచిపెట్టి ఊర్ధ్వ మానసికలోకంలోకి ప్రవేశించి అత్యంత విస్తృతమైన స్వేచ్ఛాయుతమైన కారణ శరీరంతో కారణలోకంలోకి ప్రవేశించ డాన్ని వివరించడం జరిగింది.

మానవుడి మహాప్రస్థానంలో ఆ విధంగా సాగుతున్న అతని భౌతికశరీర మరణం సూక్ష్మశరీరం అనే గ్రంథంలో వివరించబడింది. భౌతికశరీర మరణం తర్వాత అతడి కామలోక జీవితాన్ని కామ శరీరం అనే గ్రంథంలో వివరించటం జరిగింది. ఆ తరువాత అతడి స్వర్గలోక జీవితాన్ని, అతడు ఊర్ధ్వ మానసిక లోకంలోకి ప్రవేశించిన తర్వాత కారణ శరీరంతో అతడి స్వీయగృహంలో ప్రవేశించిన తర్వాత జరిగే అతడి జీవితాన్ని వివరించడం జరిగింది. దీని ద్వారా మానవుడికి అతడి మూడు అధో శరీరాలకి వున్న సంబంధ బాంధవ్యాలు సమగ్రంగా తెలిసివస్తాయి. మానవుడికి అతడి మూడు అధోశరీరాలైన భౌతిక, కామ, మానసిక శరీరాలను కలిపి దేహాత్మ అని అంటారు. ఈ కారణ శరీరంలో ఉన్నప్పుడే నిజమైన మానవుడు లేదా జీవాత్మకి తన దేహాత్మతో ఉన్న బాంధవ్యం గురించి తెలిసివస్తుంది. దేహాత్మ (Physical Body), జీవాత్మ (Cosmic Body) అనే అధ్యాయంలో విపులంగా తెలుపబడింది.

మానవుడి మహాప్రస్థానంలో అతడు నిజగృహం నుంచి పునర్జన్మ కోసం క్రింది లోకాలకు ఎలా వస్తాడో ఆ తర్వాత వివరించారు. చివరి అధ్యాయం లో పరమగురువుల శిష్యుడుగా అంగీక రించబడటానికి సర్వవిధ యోగ్యతలు కలిగిన శిష్యుడి జీవితాన్ని వర్ణించారు. ఈ పరమగురువులు మానవాళికి అగ్ర సోదరులు. మనలాంటి చిన్నతమ్ముళ్ళకి అనంతమైన సహనంతో పరాజయం పొందకుండా, అవ్యాజ్యమైన ప్రేమతో పరిపూర్ణజ్ఞానాన్ని అందిస్తున్నారు.

ఈ విధంగా స్వర్గలోకంలోని మానవుడి మహాప్రస్థానాన్ని సవిస్తారంగా ఈ గ్రంథంలో వివరించారు.

## మానసిక జీవసారం

మానవుడి మానసిక శరీరాన్ని దాని ఆకృతిని, విధివిధానాలను, తత్వాన్ని స్థూలదృష్టితోనైనా అధ్యయనం చేయడానికి ముందు మానసిక జీవసారం (Mental Elemental Essence) గురించి తెలుసుకోవడం అవసరం.

ప్రకృతిలోని ప్రతిలోకంలోని అణువుల తరగతులని అధ్యయనం చేసిన విషయాన్ని ఒకసారి జ్ఞాపకం తెచ్చుకోవాలి. త్రిమూర్తులలో మూడవదైన పరమేశ్వర తత్వం (Holy Spirit, The Life Giver in Christian Terminology) సముద్రమంతటి కన్యాద్రవ్యరాశి మూల ప్రకృతిలోకి ప్రవేశిస్తుంది. ఈశ్వరుడి చైతన్యం అణువుల్లోని ద్రవ్యరాశికి చైతన్యాన్ని కలిగించి కొత్త శక్తులను అవకాశాలను ఆవిష్కరిస్తుంది. ఈ కారణంగానే ప్రతిలోకంలోనూ క్రింది స్థాయి తరగతుల విభజన జరుగుతున్నది. ఆ విధంగా ద్రవ్యరాశి చైతన్యం పొందిన తర్వాత పరబ్రహ్మ స్వరూపం యొక్క రెండవ మహాచైతన్యతరంగం క్రిందికి దిగి వస్తుంది. దీనినే క్రైస్తవ పరిభాషలో పరిశుద్ధాత్మకి మేరీకి జన్మించిన పుత్రుడు (కుమారుడు) గా అభివర్ణించారు.

పరబ్రహ్మ స్వరూపం నుంచి దిగి వచ్చిన మహాచైతన్య తరంగాన్ని భిన్న దశలలో విభిన్నమైన పేర్లతో వివరించారు. దీనిని ఒకమాటలో తురీయాత్మ సారం (Monadic Essence)గా వివరించారు. ముఖ్యంగా భిన్న లోకాలలోని అణువుల తరగతులలోకి ఇది ప్రవేశించినప్పుడు ఇలా చెప్పుకున్నారు. ఈ స్థితిలోనే తురీయాత్మకి శాశ్వత అణువులను ప్రసాదించే యోగ్యత ఇది పొందగలుగుతుంది.

ఈ ఈశ్వరాంశ అణువేతరమైన పరమాణు ద్రవ్యరాశిని ఆవరించినపుడు దీనిని జీవవర్గసారం (Elemental Essence) అంటారు. ఈ పదాన్ని మధ్యయుగంలోని ఆధ్యాత్మికవేత్తల దగ్గర నుండి తీసుకోవడం జరిగింది. ప్రకృతిలోని భిన్నస్వరూపాల ఆత్మలు (Elemental) ఈ ద్రవ్యరాశిలోకి ప్రవేశిస్తాయి. దీనినే మనం జీవవర్గసారం (Elemental Essence) అని చెప్పుకున్నాము. ఈశ్వరాంశ క్రింది లోకాల్లోకి ప్రవేశిస్తున్నప్పుడు మానసిక లోకంలోని పైమూడు ఊర్ధ్వతరగతులని చైతన్యవంతం చేస్తుంది. దీనిని ప్రథమ జీవవర్గ రాజ్యం (First Elemental Essence) అని అంటారు.

ఒక గోళచక్రకాలం అంతా అందులో ఈశ్వరాంశ నివసించిన తరువాత మానసికలోకంలోకి క్రింది నాలుగు తరగతులలోకి ప్రవేశిస్తుంది. ద్వితీయ జీవవర్గ రాజ్యాన్ని మరొక గోళచక్రకాలం పాటు ఆవరిస్తుంది. దీనినే మానసిక జీవసారం (Mental Elemental Essence) అని పేర్కొన్నారు.

ఈశ్వరాంశ మరొక గోళచక్రకాలం పాటు కామలోకంలో గడుపుతుంది. అప్పుడు దాని తృతీయ జీవవర్గరాజ్యం (Third Elemental Essence) లేదా కామజీవవర్గసారం అని పిలుస్తారు. ఈశ్వరుడి మహాచైతన్య తరంగం ఏడుసార్లు ఏడు గ్రహాలలో సాగించిన ప్రయాణాన్ని ఒక గోళచక్ర కాలాలు వున్నాయి. దీనిని (Textbook of Theosophy - CWL) గ్రంథంలో వర్ణించారు. ప్రకృతిలోని ఈ మూడు జీవరాజ్యాలు భిన్నరూపాలలో అవతరించినప్పుడు మనకు తెలిసిన వృక్ష జంతువర్గాలు ఏర్పడుతున్నాయి. దీనితోపాటు ప్రతి జీవవర్గ రాజ్యంలోనూ ఏడు విధాలైన రేఖలసారం వుంది. అందులో కూడా ఏడు ఉపతరగతులు వున్నాయి.

స్వర్గ నరకాలు, మానవుడి మరణానంతర మహాప్రస్థానాన్ని అత్యంత వివరంగా దివ్యజ్ఞాన సమాజ సాహిత్యంలో ఏ.ఇ.పావెల్ రచించిన నాలుగు గ్రంధాల ఒక గ్రంథమాల వివరిస్తున్నది... అవి

1. సూక్ష్మ శరీరం.
   ETHERIC DOUBLE
2. కామ శరీరం.
   THE ASTRAL BODY.
3. మానసిక శరీరం.
   THE MENTAL BODY.
4. కారణ శరీరం.
   CAUSAL BODY.

ఈ గ్రంధాల్లో మొదటి రెండు గ్రంధాలను నేను ఇప్పటికే అనువదించాను. తెలుగు ఫెడరేషన్ వారు ముద్రించారు. ఇప్పుడు మూడవ గ్రంథం మానసిక శరీరం THE MENTAL BODY. అనే గ్రంధాన్ని. మీకు. అందిస్తున్నాను...

మానవుడి మరణానంతర జీవితం నరకంలో ఎలా ఉంటుంది. ఈ గ్రంధంలో స్వర్గ లోక సౌఖ్యాలు ఆనందాలు ఎలా ఉంటాయి అనే వివరాలు ఉన్నాయి.

నేను ఈ సమస్త వివరాలు వ్యాఖ్యాన పూర్వకంగా అంతర్ముఖం అనే Whatsapp skype.Group ద్వారా వివరిస్తున్నాను.

# దేవాచన్

– డా॥ ఈ.వి.కె.శివానంద్

చాలా మంది ఆత్మలు మరణం తరువాత కోరికలు తీర్చబడే ప్రదేశం దేవాచన్. థియోసఫీ ప్రకారం మానవులు తమ (కామ)రూపాన్ని విడిచిపెట్టిన తరువాత తాను ప్రవేశించే రెండు ప్రదేశాలైన – (స్వర్గం నరకం) మధ్య ఒక ఇంటర్మీడియట్ స్టేట్‌గా పరిగణించ బడుతుంది, ఇది స్వర్గంపై మన విశ్వాసానికి అనుగుణంగా ఉంటుంది. ఏదేమైనా, దేవాచన్ అనేది భౌతిక ప్రపంచంలోకి–మన ఆత్మ–పునర్జన్మకు ముందు ఉన్న తాత్కాలిక, మధ్యంతర స్థితి అని చెప్పవచ్చు.

సి.డబ్ల్యు.లెడ్బిటర్ ప్రకారం – మానసిక ఉపరితలంపై "దేవాచన్" భూమి యొక్క ఉపరితలం నుండి చాలా మైళ్ళ దూరంలో ఉంది. దీక్ష (initiation) యొక్క సున్నా స్థాయి వద్ద ఉన్న ఆత్మలు (భూమి నివాసులలో అధిక శాతం) వారు చనిపోయినప్పుడు (సమ్మర్‌ల్యాండ్) 'ద్యు' విమానం (by Lighted Vehicle) లో భూమి ఉపరితలం నుండి కొన్ని మైళ్ల దూరానికి వెళుతుండగా– మొదటి, మరియు రెండవ స్థానానికి (initiations) చేరుకున్న వారు, లేదా మూడవ స్థాయి దీక్ష (initiation) పొందిన వారు చనిపోయినప్పుడు దేవాచన్‌కు వెళతారు. నాల్గవ స్థాయి దీక్షలో ఉన్న ఆత్మలు (arhats)–అర్హతులుగా మారిన (ఇకపై పునర్జన్మ అవసరం లేని ఆత్మలు) మోక్షం అని పిలువబడే చివరి స్వర్గంకు వెళతారు. నాల్గవ స్థాయి దీక్షకు చేరుకున్నప్పుడు, ఒకరు ప్రత్యేకబుద్ధుడు' అయి, వెంటనే మోక్షంలోకి ప్రవేశించవచ్చు, లేదా 'బుద్ధుడు' లేదా 'బోధిసత్వుడు'గా మారి తాను ప్రవేశించే ముందు ఇతరులకు నేర్పించవచ్చు. నాల్గవ స్థాయి దీక్షకు చేరుకున్న తరువాత ఆధ్యాత్మిక సోపానక్రమంలో 'మాస్టర్' అవ్వడానికి కూడా 'ఒకరు' ఎంచుకోవచ్చు. అప్పుడు వారికి నిర్వాణంలోకి ప్రవేశించడం – లక్షలాది, బిలియన్లు లేదా ట్రిలియన్ల సంవత్సరాలు (మానవ సంవత్సరాలలో) ఆలస్యం అవుతుంది. ఒకరి పనులను పూర్తి చేయడం ద్వారా దీక్షా నిచ్చెన

**(మిగిలినది 18వ పేజీలో..)**

# దివ్యజ్ఞాన బోధన ప్రకారం జ్ఞాపకశక్తి అంటే ఏమిటి? మనకు పూర్వ జన్మ జ్ఞాపకాలు వుండవెందుకు?

– హెచ్.బి.బ్లావట్స్కీ

మునుపటి ఆలోచనలు, పనులు మరియు సంఘటనల జ్ఞానం , మన మనస్సులోని జ్ఞాపకాలు గుర్తుంచుకోవడం మరియు నిలుపుకోవడం మొదలైనవి కలిపి – 'జ్ఞాపకశక్తి' అని మనస్తత్వవేత్తలు నిర్ధారించారు. దీనినే "మనస్సు" అని అంటూ దాని యొక్క స్వభావాన్ని ప్రపంచానికి వివరించడానికి తల్లక్రిందులు అవుతున్నారు. దివ్యజ్ఞానం ప్రకారం బ్లావట్స్కి – దీనిని మన అంతర్గత శక్తి అని అన్నారు. అవి మన పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాలు పనిచేస్తే వచ్చే ఫలితం అన్నారు. అది అందరికీ తెలిసిందే. ఇవి అన్నీ శరీరాన్ని ఉపాధిగా చేసుకుని వుంటాయి. ఎప్పుడైతే మనకు దివ్య శరీరం (దీన్నే అంతఃకరణ శరీరం అని అంటారు) ఏర్పడుతుందో అప్పుడు మన మనసు, దైవిక లోక మనసుతో ఒకటిగా వుంటుంది.

మన భౌతిక జ్ఞాపకశక్తి కాని –మన భౌతిక మెదడు వెలుపల మరియు వెలుపల ఒక అంతర్జ్ఞాన గ్రహింపు లేదా గ్రహణశక్తి లేదా గ్రాహ్యా శక్తి ఒక కవరింగ్ అని కూడా అన్నారు (outer sheath). ఇవేవీ మన తరువాత జన్మకు రావు. ఒక ఉదాహరణ : ఒక ఐస్ గడ్డ మీద ఇంకు జల్లితే, గడ్డ కరిగి పోతే ఆ ఇంకు మరక వుండదు. కానీ ఐస్ గడ్డ పూర్తిగా కరిగి నీరై పోయిన తరువాత అందులో ఇంకు కలిపితే, ఆ నీరంతా ఇంకు రంగు లోకి మారిపోతుంది. ఇప్పుడు ఆ నీటిని గడ్డ కట్టిస్తే, ఆ ఐస్ గడ్డ అంతా ఇంకు రంగు లో వుంటుంది. అదే పూర్వ జన్మ జ్ఞాపకం. మామూలు జ్ఞాపకాలు పైపైనే వుంటాయి. ఇంకా ముసలితనంలో అవికూడా గుర్తుండవు. ఇక పై జన్మకు కూడా గుర్తుంటాయా? మీరే ఆలోచించండి. మీకే అర్థమవుతుంది.

వివేకం మరియు జ్ఞానం ద్వారా, ఎవరైనా మోక్షానికి చేరుకోవచ్చు మరియు జనన–మరణ చక్రం నుండి విముక్తి పొందవచ్చు మరియు "దేవచన్" యొక్క "తప్పుడు ఆనందం" (స్వర్గ సుఖాలు) కూడా పొందవచ్చు.

**– హెచ్.పి. బ్లావట్స్కీ, (ది సీక్రెట్ డాక్ట్రిన్ (1888), పేజి – 39.**

# ఓం నమో భగవతే వాసుదేవాయ

- సేకరణ : బండారు భాగ్యలక్ష్మి, నర్సాపురం
సెల్ : 9963893525

**శ్రీభగవానువాచ -**

**భోక్తారం యజ్ఞతపసాం**
**సర్వలోకమహేశ్వరమ్**
**సుహృదం సర్వభూతానాం**
**జ్ఞాత్వామాం శాన్తిమృచ్ఛతి.**
(అ.5, శ్లో. 29)

**తాత్పర్యము :** యజ్ఞముల యొక్కయు, తపస్సుల యొక్కయు భోక్త (ఫలములనుభవించు వాడు) గను సమస్తలోకముల యొక్క ఈశ్వరుడు (ప్రభువు, శాసకుడు) గను సమస్త ప్రాణుల యొక్క హితకారిగను, నన్నెరిగి మనుజుడు శాంతిని బొందుచున్నాడు.

**వ్యాఖ్య :** శాంతిని సాధించుట ఎట్లు ? దుఃఖ నివృత్తి, పరమ శాంతి రూప మోక్షమెట్లు కలుగును ? అను ప్రశ్నలకిచ్చట సమాధానము చెప్పబడుచున్నది. ఎవడు భగవంతుని (ఆత్మను) తెలిసికొనునో, ఆతడే శాంతి పొందునని వచింప బడినది. అయితే ఆ భగవంతుడెట్టి వాడు? ఆతని లక్షణములు ఇచ్చట పేర్కొనబడినవి - (1) సమస్త యజ్ఞముల యొక్కయు, తపస్సుల యొక్కయు ఫలముల ననుభవించువాడు. పరమాత్మ చరాచర ప్రాణి కోట్లయందంతటను వ్యాపించి యుండుట వలన, సమస్త పుణ్య కార్యముల యొక్క, ధర్మకార్యముల కర్తయు, ఫలభోక్తయు ఆతడే అయి యున్నాడు,

(2) మఱియు ఆతడు సమస్త జగంబులకు ప్రభువు, 'మహేశ్వరుడు' ఆతనికి మించి మఱియొకడు లేనేలేదని అర్థము,

(3) ఈ ప్రకారముగ సర్వ లోకములకు నియామకుడైనప్పటికిని ఆతని హృదయము అతికోమలము అగు ప్రవృత్తి కలిగియుండును.

ఏలయనిన సమస్త ప్రాణికోట్లకును అతడు పరమ మిత్రుడు, ఉపకారి, హితకారి 'సుహృత్తు' (ప్రతి ఫలము కోరక సహాయపడువానిని 'సుహృత్తు' అందురు) సర్వభూతానామ్ అని చెప్పుట వలన ఒకరికి కాదు, కొందరికికాదు సమస్త ప్రాణులకును మేలొనర్చుటకు ఆతడు బద్ధకంకణుడై యున్నాడు అని భావము. జీవులను ఈ సంసార దుః ఖసాగరము నుండి ఉద్ధరించి

తరింపజేయుటకై ఈ గీతా జ్ఞానమును లోకమునకు ప్రసాదించుటయే ఆతని పరమ వాత్సల్యమునకు, సహృదయతకు తార్కాణము మరియు వేదశాస్త్రములను సృష్టించి జనులకు మహాఉపకారము గావించెను. 'తేషా మహం సముద్ధర్తా' అనునట్లు భక్తులను కాపాడుటకు ఆతడు సంసిద్ధుడైయే యున్నాడు. ఈ దేహరచనగాని, ప్రపంచ రచననుగాని చక్కగ వివేచించి చూచినచో ఆ భగవానుని దయాళుత్వము పద పదమునందును గోచరము కాగలదు. ఇట్టి లక్షణములు పరమాత్మ కలిగి యుండునని ఇచ్చట తెలుపబడినది. ఈ ప్రకారముగ భగవానుని మహిమను ఎఱుగువాడు ఊరకనుండక అనవరతము ఆతనినే ధ్యానించుచు, భక్తితో సేవించుచుండును. గావున తత్ఫలితముగ నాతడు పరమశాంతిని బొందును 'తేషాం శాన్తి శ్శాశ్వతీ నేతరేషామ్' – ఆ పరమాత్మను తెలిసి కొనినవారికే శాశ్వతమగు శాంతి లభించునుగాని తదితరులకు కాదని ఉపనిషత్తులు ఉద్ఘోషించుచున్నవి. భగవత్తత్వమునెరిగి ప్రతివారును శాంతిని పొందవలయును. పరమాత్మ సర్వలోకైక ప్రభువు అని తెలిసికొని ఆతనిని ధ్యానించుటయే శాంతికి రాజమార్గము. భక్తియే శాంతికిబాట ముందుగ భగవంతుని స్వరూపమును, భగవత్తత్వమును చక్కగ తెలిసికొన వలెను. సామాన్యముగ లోకములో ఒక చిన్న అధికారి తమ గ్రామమునకు వచ్చినచో జనులాతనిని ఎంతయో ఆదరించి గౌరవించుదురు. ఒక రాజు వచ్చినచో ఇంకను ఎక్కువగ గౌర వించుదురు కాని రారాజై, చక్రవర్తులకు సమస్త బ్రహ్మాండములకు నియంతయై నట్టి సర్వేశ్వరుడు చెంతనే యున్నప్పటికి కొందఱి జనులకాతనిపై విశ్వాసము లేకుండట అత్యంత శోచనీయము. ఇట్టి దైవ విశ్వాసరాహిత్యమే జీవుని పతనము నకు అశాంతికి ప్రధాన హేతువు కాబట్టి భగవానుని మహిమను గుర్తెరిగి భక్తితో నిరతము ఆతనిని సేవించుటయే శాంతికి, సుఖమునకు జన్మరాహిత్యము నకు ఏకైక మార్గము ఈ సత్యమునే ఈ శ్లోకము నిరూపించుచున్నది.

**శ్రీభగవానువాచ –**

**ఉద్ధరేదాత్మనాఽ ఽ త్మానం**
**నాత్మానమవసాదయేత్**
**ఆత్మైవ హ్యాత్మనో బన్ధు**
**రాత్మైవ రిపురాత్మనః**

(అ.6, శ్లో. 5)

**తాత్పర్యము :** తన్నుతానే ఉద్ధరించుకొనవలెను. తన్ను అధోగతిని

బొందించుకొన గూడదు. ఏలయనగా ఇంద్రియ మనంబులను జయించినచో తనకు తానే బంధువున్ను, జయింపనిచో తనకు తానే శత్రువున్ను అగును.

**వ్యాఖ్య :** ప్రతిజీవుడున్ను తన్నుతానే ఉద్ధరించు కొనవలసినదిగా భగవానుడు ఉద్బోధించుచున్నాడు. గురువులు, శాస్త్రములు, దైవము దారి చూపుదురే కాని నడవ వలసినది తానే, తమ్ము తాము ఉద్ధరించు కొనజూచు వారికి మాత్రమే భగవానుడు సహాయము జేయును సోమరులై, ఒకింతైనను ఇంద్రియ నిగ్రహము, వైరాగ్యములేక, భోగ పరాయణులై – దేవుడే మాకు మోక్షమును ఇప్పించును అనుకొనుట గాని, గురువు తమను కైవల్యధామము నకు గొనిపోవుననుకొనుటగాని వెఱ్ఱి ఆలోచన. భగవంతుడుగాని, శాస్త్రములు గాని, గురువులుగాని సోమరులకు అకర్మణ్యులకు ఉచితముగ మోక్షమును ఇవ్వరు. దుఃఖరాహిత్యము, మోక్షము, జననమరణ రూప బంధ విచ్ఛేదము, పరమానంద ప్రాప్తియను వస్తువును అభిలషించువాడు దానికెంత విలువను చెల్లింపవలసియుండును ? సోమరిగా యుండినచో అది సాధ్యపడునా ? ఎంతయో త్యాగము, ఎంతయో సాధన, ఎంతయో ఇంద్రియ నిగ్రహము దానికి అవసరము. అట్టి ఆధ్యాత్మ సాధనరూప మూల్యమును జీవుడు చెల్లించనిదే సాక్షాత్ పరమేశ్వరుడు కూడా జీవునకు ఏమియు ఇవ్వడు కావున కొంత శ్రమ పడవలెను పెద్దలు బోధించిన మార్గమును అనుసరించవలెను. మహాత్ములగువారు ఎంతయో శ్రమపడి కష్టములకోర్చి, శీతోష్ణాది ద్వంద్వములను సహించుచు ఎన్నియో సంవత్సరములు కఠోరములగు సాధనలను జేసి తమ చిత్తమును, ఇంద్రియములను తామే నిగ్రహించు కొని ధన్యులైరి. అట్లే తక్కిన వారున్ను ప్రయత్న పూర్వకముగ తమ చిత్తమును తామె వైరాగ్య బోధోపరతులద్వారా శుద్ధ పరచవలెను అట్లు శుద్ధ పడిన మనస్సే జనులను సంసారమను గోతి నుండి పైకి తీయగలదు. మనుజుడు తన రోగమునకు తానే మందుతిని ఎట్లు నయము చేసుకొనుచున్నాడో, తన ఆకలిని తానే అన్నము తిని ఎట్లు తీర్చుకొనుచున్నాడో, అట్లే భవరోగ పీడితుడు అగు జీవుడు తానే స్వయముగ సాధన చేసి తరించవలెను. ప్రపంచములో తన యొక్క ఉద్ధారకులు బంధుమిత్రులు కాదు. మరి ఎవ్వరును కాదు. తన యొక్క శుద్ధ మనస్సే తన యొక్క ఉద్ధారకుడు.

విషయ రాహిత్యము కలిగి దృశ్యవాసన లేవియు లేకుండు తన నిర్మల చిత్తమే తన యుద్ధారకుడు. తన యొక్క మలిన మనస్సే తనకు పతనమును కలుగ జేయును, కాబట్టి అదియే తన శత్రువు. సామాన్యముగ ప్రతివానికిని మనస్సు నందు రెండు భాగములుండును. ఒకటి మంచి భాగము, మఱియొకటి చెడ్డ భాగము ఒకటి ధర్మము వైపు ఈడ్చునది మఱియొకటి అధర్మము వైపు ఈడ్చునది వీనిలో మొదటిదానిచే రెండవ దానిని ప్రయత్న పూర్వకముగ ఓడించి దానిని ధర్మము వైపు త్రిప్పుకొనవలెను. బంధువు తనయందే కలడు శత్రువు తనయందే కలడు శుద్ధ చిత్తమే బంధువు, వశాకృత మనస్సే బంధువు. మలిన చిత్తము, అవశాకృత మనస్సు తనకు శత్రువు అది తనకు మహా అపకారము చేయగలదు బాహ్యాశత్రువు ఈ జన్మ యందు మాత్రము హింసింపగలదు అంతఃశత్రువగు మలిచిత్తము, జన్మ జన్మాంతరము జీవుని వెంబడించి బాధించును – తన్ను తాను ఉద్ధరించు కొనవలయును అని చెప్పినందు వలన జీవునకు ప్రారబ్దము అనునది అడ్డుగా ఉండదనియు, తన్నుతాను ఉద్ధరించు కొనుటకు వీలున్నదనియు బోధించి నట్లైనది. **(సశేషము)**

*(గీతామకరంద రచయిత శ్రీవిద్యాప్రకాశానందగిరి స్వామివారి నిత్యస్మరణీయ గీతావాక్యములు కొన్ని యధాతథంగా.)*

---

## ( దేవాచన్ 13వ పేజీ తరువాయి..)

ఎక్కడం పూర్తయ్యే వరకు ఆధ్యాత్మిక సోపానక్రమంలో 'మాస్టర్' అవ్వచ్చు.

'ఆంత్రోపోసోఫీ' దృక్పథం నుండి : (రుడాల్ఫ్ స్టైనర్)– ఇలా చెప్పారు. దిగువ దేవాచన్ (లేదా హెవెన్లీ వరల్డ్) మరియు హయ్యర్ దేవాచన్ (లేదా వరల్డ్ ఆఫ్ రీజన్) అని రెండు "సూపర్సెన్సిబుల్" రాజ్యాలు, 'ద్యులోకానికి పైన, భావోద్వేగాలతో సంబంధం కలిగి ఉంటారు అని, ఆ పైవారు ప్రేరేపిస్తారు అని చెప్పారు. పోల్చి చూస్తే, మానసిక రాజ్యం (Mental Body)ఆలోచనతో ముడిపడి ఉంటుంది.

# ఈస్టర్ ద్వీపము మిస్టరీ

– శ్రీమతి యం.రాజసరస్వతి, గుంటూరు
సెల్ : 9490541800



గతించిన కాలాల నిదర్శనంగా ఈస్టర్ ద్వీపం నిల్చింది. దాని విగ్రహాలు బమైన్, మనకు చెప్పకనే చెప్తున్నాయి.

ఈస్టర్ ద్వీపము (Teapi, (or) Rara-nui) ఒంటరి ద్వీపము. దక్షిణ అమెరికా తీరము నుంచి 2000 మైళ్ళ దూరంలో వున్నది. ఆ ద్వీపము పొడవు 12 మైళ్ళు, వెడల్పు 4 మై. నశించిన క్రేటర్ ఎత్తు 1050 అడుగులు. ద్వీపం నిండా గోతులే. ఇంకా ఎక్కువ కాలము జరిగితే అవి కూడా వుండేవి కావు.

ఎవరు ఆ రాతి విగ్రహాలు చేశారు? యాత్రికులకు అవే ఆకర్షణలక్కడ, ఎవరికీ తెలియదు. వాని పనితనము చాలా ఉన్నతము. Cook గమనించే నాటికి అవి 27 అడుగుల ఎత్తుతో, భుజాల మధ్య 8 అడుగుల వెడల్పుతో నిల్చునివున్నవి. కొన్ని, ఇంకా ఎత్తు వున్నాయి. అన్నీ పడుకుని వున్నాయి. నిలబడివున్నవాటి నీడలు సూర్యరశ్మి నుంచి దాదాపు 30 మందిని కాపాడ గలవు. వీటిని నిర్మించిన దిమ్మెలు 30, 40 అడుగుల పొడవు 12 నుంచి 16 అడుగుల వెడల్పుంటాయి. వాటి పదార్థము "town stones of cyclopean styles"లో వుంది. అవి "పెరు" దేశపు దేవాలయ గోడలను పోలి వున్నాయి. ముక్కలు అతికి చేసినట్లుగా లేవు అవి. వారి ఎత్తులో వున్నవారు, తమవలె వాటిని చేసినట్లున్నాయి. ఒకటి బ్రిటిష్ మ్యూజియంలో అద్భుతం వలె వున్నది. కొంత భూమిలో ఇమిడిన ఆ విగ్రహాలు నిద్రపోతున్నట్లుగా వున్నాయి. ముక్కు, నోరు, గడ్డము, తలపై Cap, తలవెనుక పాగా వలె వున్నాయి. ఎవరు చేశారన్న ప్రశ్న అందరిదీ, ద్వీపము చాలా భాగము మునిగినది. బమైన్ విగ్రహము, న్యూయార్క్ విగ్రహం కంటే పెద్దది, తేనె

తుట్టెవంటి పెద్దచిల్లులు కలిగిన పర్వత రాళ్ళు ఉపయోగించినట్లుగా వున్నవి. ఉత్తర రాతి పర్వతాలను దాటి వచ్చిన “Giants” పనిగా మనం భావించవచ్చు. అమెరికాలో కూడా వారి ఎముకల అవశేషాలు కన్పించినవి.

బమియన్ విగ్రహాలు ఆసియా కేంద్ర ప్రాంతములో వున్నాయి. బమియన్ అనేది ఒక చిన్న సగం క్షీణించిన పట్టణము. అది ఆసియా కేంద్ర ప్రాంతంలో వున్నది. హిందూఖుష్ పర్వత గొలుసులో, కాబూల్ ప్రాంతములో, సముద్రానికి 8500 అ. ఎత్తున, గుల్‌గులే సిటీలో ఒక భాగంగా “బమియన్” వుండేది. చంఘిజ్‌ఖాన్ దాన్ని సర్వనాశనం చేశాడు. 13వ శతాబ్దంలో బౌద్ధులు విహారాలు అక్కడ ఏర్పరచుకున్నారు. లోయలలో, రాళ్ళు కలసి ఏర్పడిన గుహలలో సహజ బౌద్ధ విహారాలు వుంటాయి. జలాలాబాద్ లోయలు, రాతిని నిర్మించిన దేవాలయాలలో ఇండియతో బుద్ధవిహారాలుంటాయి. వాటిని చాలా కాలము బుద్ధ విగ్రహాలుగా భావించారు. VII శతాబ్దములో హ్యూయెన్ సాంగ్ దర్శించి, చెప్పేవరకు అవి బుద్ధ విగ్రహాలుగనే భావించారు.

173 అ. ఎత్తు, 7 అ – న్యూయార్క్ లిబర్టీ విగ్రహం కంటే ఎత్తు. Rhodesలో సమూహాలు – 120 – 130 అ. ఎత్తు.

2వది 120 అ. 150 అ. లిబర్టీ విగ్రహం కంటే ఎత్తు.

3వది 60 అ. మిగిలినది కొంత చిన్నది.

తల, పెద్దచెవులు బుద్ధుని తలపించెడు విగ్రహాలు అవి. పెద్ద చెవులు సర్వత్రా వ్యాపించిన దివ్య జ్ఞానానికి, అన్నింటినీ వినగల సమర్థతకు, సర్వజీవులను ప్రేమించే తత్వానికి నిదర్శనమని అక్కల్టిస్టులు చెపుతారు.

బుద్ధుడు అందరి ఆక్రందనలు వింటాడని, ఆయన ఆర్యన్ హిందువవి, చెప్తారు. హ్యూయెన్‌సాంగ్ ఆ విగ్రహాలకు తగిలించిన ఆభరణాలు ఎంతగానో మెరుస్తున్నాయని అన్నారు. ఆ విగ్రహాల పదార్థము రాతిపై ప్లాస్టర్‌లా వుందని, బౌద్ధమతానికంటే ముందు కాలానికి చెందినవనీ అర్థమవుతోంది.

బౌద్ధ సన్యాసులు కొందరు వాటిని తమ దైవం “తథాగతునిగా” భావించి

(మిగిలినది 27వ పేజీలో...)

# అంటువ్యాధులు, మహమ్మారులు దివ్యజ్ఞాన సమాజపు దృక్పథం

**శ్రీ కె.వి.ఎల్.కాంతారావు,**
హైదరాబాద్.

**(గత సంచిక తరువాయి)**

**న్యూయార్క్‌లో జరిగిన ఆర్యన్ థియోసాఫికల్ సొసైటీ సమావేశంలో అధ్యక్షులు డబ్ల్యూ.క్యూ.జడ్జ్ అంటు వ్యాధుల అంశంపై చేసిన ప్రసంగం.**

అమెరికా దేశం ఇప్పుడు ఒక వ్యాధితో ముఖాముఖి తలపడుతోంది, ఇక్కడికి ప్రవేశించకుండా నిరోధించక పోతే అది అంటువ్యాధిగా మారే ప్రమాదం ఉంది. వినాశనం సృష్టించ డానికి కలరా ఇదివరకు ఒకసారి ఇక్కడ ఉంది, అది మళ్ళీ ప్రవేశించవచ్చు. భారతదేశంలో శాశ్వతంగా ఉన్న కలరా, మక్కాకు మహమ్మదీయుల తీర్థయాత్రల ద్వారా, అక్కడ నుండి రష్యాకు, తరువాత ఐరోపా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణించి, మళ్ళీ ఇక్కడకు చేరుకుం టుంది. ఇది ఇప్పుడు మన తీరాల వద్ద దాగుకొని ఉంది, బహుశా ఇతర ప్రదేశాల ద్వారా మన దేశంలోకి రాబోతోంది. ఇది శారీరక అంటువ్యాధి, ప్రస్తుతానికి చాలా ముఖ్యమైనది, కాని, ఇది మనిషి యొక్క మానసిక, నైతిక క్షేత్రాలలో వృద్ధి చెందే ఇతర అంటువ్యాధుల మాదిరిగానే దివ్యజ్ఞాని దృష్టిలో అంత ముఖ్యమైనది కాదు.

కలరా, పసుపు జ్వరం (yellow fever - కామెర్ల జ్వరం కాదు), ఫ్లూ జ్వరము (grippe) మొ॥ విచిత్రమైన వ్యాధులు, ఇవి ఆకస్మికంగా దాడి చేసి భయపెడతాయి, కానీ ఇవి నిజంగా శారీరకమైనవి, నివారింప గలిగినవి, తరచుగా నయం చేయగలిగేవి. కలరా, ఫ్లూ జ్వరము మొదటిసారిగా వచ్చిన ప్రదేశాలకు భిన్నంగా వేరే చోట తరచు గాను, అకస్మాత్తుగాను వస్తుండేవి, దానిలో ఉన్న రహస్యం ఏమాత్రం భౌతికం కాదు; కానీ, తూర్పు దేశాల్లో పాము కాటు వల్ల శరీరమంతా వ్యాపించడానికి కొన్ని సెకన్లు పడితే, కొన్ని ఇతర సందర్భాలలో తక్షణమే మరణం సంభవిస్తుంది, అయితే ఇక్కడ రహస్యం అనేది వ్యాధి గురించి అజ్ఞానంలో ఉండడమే.

తర్వాత చేసిన ప్రయోగాలలో నాగుపాము, ఇతర పాముల విషం రక్తం యొక్క కణాలను ఊహించలేని వేగంతో

నాశనం చేస్తుందని తేలింది, రక్త కణాలు విష ప్రభావాన్ని తక్షణమే ప్రసరింప చేస్తాయని తెలుసుకున్నారు. అదేవిధంగా, వివిధ రకాల సూక్ష్మజీవులు అద్భుతమైన కోట్ల రెట్ల వేగంతో ఎలా వృద్ధి చెందు తాయో బ్యాక్టీరియాని అధ్యయనం చేసిన శాస్త్రజ్ఞులు నిరూపించారు.

సూక్ష్మజీవులు వ్యాధిని ఉత్పత్తి చేస్తాయని, నిరోధిస్తాయని విజ్ఞాన శాస్త్రం సరైనవిధంగానే చెప్పిందనడాన్ని ఏ దివ్య జ్ఞాన సభ్యుడు కూడా ఖండించకూడదు. ఎందుకంటే, ఇది దివ్య జ్ఞానానికి సంబంధించిన 'సూక్ష్మ జీవకణ సిద్ధాంతం', ఒకానొకప్పుడు ఇది రహస్యంగా ఉండేది; అప్పుడు దీనిని రెండు తరగతులుగా వర్గీకరించిన 'జీవులు' అనేవారు – మొదటి రకం నిర్మాణాత్మకమైనవి, రెండవ రకం వినాశకారకమైనవి. ఈ రెండు రకాలు పోరాడుతూ ఉండేవి, ఏ వైపు గెలిచినా, ఫలితం వ్యాధి – మరణం, లేదా ఆరోగ్యం – జీవనం. పాతకాలపు దివ్య జ్ఞానులు దీనిని కూడా మనిషి యొక్క జీవిత కాలానికి కారణమని నమ్మేవారు. పరిపక్వమయే సమయం వరకు నిర్మాణాత్మకమైనవి గెలిస్తే, అవి మళ్లీ మరో రెండు తరగతులుగా విభజించుకునేవి, ఒక తరగతికి చెందినవి మరొక తరగతికి చెందిన వాటిని నాశనము చేయడానికి ప్రయత్నిస్తూ, చివరికి సుమారు 70 సంవత్సరాల వయసులో దేహానికి మరణాన్ని సంభవింపచేసేవి.

ఈ సూక్ష్మ జీవకణ సిద్ధాంతం (microbe theory) మానసిక, ఇంకా నైతిక రంగాలకు కూడా చెందుతుందని దివ్య జ్ఞానులు నొక్కి చెప్పారు, మనుషులలో నైతికంగా ఈ అంటు వ్యాధులు చెలరేగే అవకాశం ఉండవచ్చని, అంతకుముందు చాలా వివేకం ఉన్న వ్యక్తులలో కూడా వారి వ్యక్తిత్వంలో ఆకస్మిక మార్పులకు కారణమవుతాయని వివరించారు. రక్తం ఏరులై పారిన ఫ్రెంచ్ విప్లవం మానసిక సూక్ష్మజీవుల ఆకస్మిక పెరుగుదల ద్వారా భయంకర స్థాయికి చేరుకుంది, ఇది అధిక సంఖ్యలో మనుషులపై నైతికమైన వ్యాధిని వ్యాప్తి చేసింది.

New Orleans లో జరిగినట్లుగానే ఉరితీతలకు, అల్లర్లకు కారణమైన మూలాలు, మనుషుల స్వభావాలలో ఈ నేరపూరిత సూక్ష్మజీవులు ఆకస్మికంగా అభివృద్ధి అయే మూలాలు కూడా ఒకటే, అంతకంటే మరేమీ తీసిపోలేదు; ఆ మనుషులు ఇతర సమయాల్లో చాలా

గౌరవప్రదంగా ఉండేవారు. ఫ్రెంచ్ విప్లవంలో చాలా మంది అద్భుతమైన వ్యక్తులు కూడా అంటువ్యాధి ఉచ్చులో పడ్డారు, వారు భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొనే వారు, లేదా అటువంటి పనులు వారే చేయవలసి వచ్చేది (do or die).

ఒక శతాబ్దం క్రితం సేలంలో మంత్ర గత్తె దహనం గురించి ప్రస్తావించారు (ఈనాటికీ భారతదేశంలో చాలా చోట్ల ప్రబలంగా ఉంది); ఆ సంఘటనలో చురుకుగా పాల్గొన్నవారు మరో విధంగా అయితే ప్రముఖమైన, గౌరవప్రదమైన పౌరులే, కానీ మానసికంగా, నైతికంగా మహమ్మారికి బాధితులు అయ్యారు, ఈ మహమ్మారి వారిని నేరపూరిత చర్యలకు ఆకర్షించింది. (ఈ సందర్భంలో మనం గ్రహించవలసిన విషయం ఏమంటే: నిజమైన దివ్యజ్ఞానులు పరిస్థితుల ప్రభావం వలన తమ వ్యక్తిత్వాన్ని మార్చు కోరు, అటువంటి పరీక్షా పరిస్థితులలో మాత్రమే అతని నుండి 'నిజమైన మనిషి' బయటకు వస్తాడు).

ప్రస్తుతం, అమెరికాలో మానసిక, నైతిక రంగాలలో ఒక సూక్ష్మజీవి వృద్ధి చెందుతోంది; ఇప్పుడైనా, తర్వాత అయినా చాలా మందికి చాలా త్వరగా సోకుతుంది. ఇటీవల ఇరువైపులా సంభవించిన సమ్మె తాలూకు అల్లర్లు, నేరాలు దీనికి నిదర్శనం; అయితే మన ఆలోచనలు, మన మానసిక భావాలు త్వరగా మారకుంటే అతిపెద్ద విప్లవం రావడం తథ్యం.

ఈ పోరాటాలలో ఇరుపక్షాల హక్కులతో సంబంధం లేకుండా, విశ్వమానవ సౌభ్రాత్ర ఆలోచనను విస్మరించే కారణాన్ని మన నాగరికత యొక్క, స్వార్థ స్వభావంలో కనుగొన వలసి ఉంది. గౌరవప్రదమైన పురుషులు కూడా ఒకరిపై ఒకరు కొపగించు కుంటున్నారు, ఏదో ఒక వర్గం వైపు ఉంటున్నారు. నిజమైన దివ్యజ్ఞాని వీరందరికీ దూరంగా ఉండాలి, లేకపోతే ఏదో ఒక వర్గానికి చెందిన అంటువ్యాధికి బలై పోవచ్చు. మతాధికారులలో కొంతమంది ప్రముఖ సభ్యులు కూడా దేశం యొక్క చట్టాలు శ్రమ జీవుల కంటే ధనవంతుల వైపే ఎక్కువ మొగ్గు చూపుతున్నాయని నొక్కి చెబుతున్నారు (ఎంత సిగ్గుచేటు!); వార్తాపత్రికలు వాటిని విమర్శిస్తుంటాయి.

ఆ సూక్ష్మజీవి ఇంకా విస్తరిస్తోంది. ఇలాగే ఇంకా ముందుకు సాగితే అఖండ మైన బలాన్ని పుంజుకుని అనేకమంది

బలి అవుతారు; దీనివల్ల ఒక పెద్ద విప్లవం సంభవించి అందరిలో కొందరిని కలహ కారులు (aggressors) వైపు, కొందరిని ఆత్మ రక్షకుల (defenders) వైపు ఆకర్షిస్తుంది. ఈ కల్లోల సందర్భంలో 'మానసిక సలహా' (mental suggestion), వశీకరణం (hypnotism) లో వచ్చిన ఆవిష్కరణలను మరచిపోకూడదు (అంతరాత్మ ప్రబోధం అభివృద్ధి చేసుకుంటే అది అర్హులైన వారిని రక్షిస్తుంది).

Mr. Judge గారు చూపిన పరిష్కారం : కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలను బహుళ ప్రాచుర్యంలోకి తేవాలి, దానితోపాటు సమయము, ధనము వెచ్చించగలిగేవారు మంచి పనులను ఆచరణలో పెట్టాలి. శ్రామికులు ధనవంతుల దగ్గరకు వెళ్లి 'దయతో చేయవలసిన పనులకు ఈ సిద్ధాంతాలు తప్పనిసరి' అని ప్రచారం చేయాలి.

ధనవంతులు తక్షణమే సార్వత్రిక ధర్మ గుణాన్ని ప్రకృతి ఆశించినట్లు ప్రదర్శించాలి, అంటే వారి సంపదకు, వారు వెచ్చిస్తున్న సమయానికి వారు ధర్మ కర్తలు మాత్రమే అని నిరూపించుకోవాలి. ఆ విధంగా మాత్రమే (ఇంకో విధంగా కాదు) విప్లవాన్ని ఆపవచ్చు. చట్టాలు పసలేనివి; హక్కుల పైన చట్టబద్ధత పైన చర్చలు పనికిరావు. పేదవాడిని ధన వంతుడు పీడిస్తాడని ఒక సాధారణ వ్యక్తి నమ్ముతాడు.

చట్టాలను తొలగించాలని కానీ, సాంఘిక అవసరాలను మార్చాలని కానీ దివ్య జ్ఞానం కోరదు. అయితే, ప్రతి వ్యక్తి పొరుగువాడికి తప్పకుండా సేవ చేయమని, బీదలను ధనవంతులు స్వార్థపూరితంగా తృణీకరించడం వినాశానికి మూలము అవుతుందని దివ్యజ్ఞానం ప్రకటిస్తుంది.

ధనవంతు రాలైన ప్రతి మహిళ ఒక గొప్ప స్వచ్ఛంద సంస్థను నెలకొల్పాలి, ధనవంతుడైన ప్రతి పురుషుడు ఆమెకు కావలసినవన్నీ సమ కూర్చాలి, తక్షణం వారి నృత్య కార్య క్రమాలు, తేనీటి విందులు, పనికిమాలిన సమావేశాలు మానేయాలి. లేకపోతే నైతిక జీవితంపై ఇటువంటి అంటువ్యాధుల భయంకరమైన ప్రభావాన్ని తప్పించలేం.

**(ది.8-6-2020న గోదావరి దివ్యజ్ఞాన సమాజం, దవళేశ్వరంవారు నిర్వహించిన అంతర్జాల సమావేశంలో చేసిన ప్రసంగము.)**

**(సమాప్తం)**

# జీవిత గమనంలో ఏకాగ్రత

**- రాజయోగి రాజవీర్**, హన్మకొండ
సెల్ : 8978691285

జీవితంలో ఏంకావాలనుకుంటారో అది చాల మందికి దక్కదు. దక్కకపోవడం సహజంగా బాధను కలిగిస్తుంది. దక్కిన దాంట్లోనే ఆనందం వెతుక్కునేవారు మరోరకం. తృప్తి, అసంతృప్తి అనేవి మనుషుల ఆలోచనా విధానంలో ఉంటుంది. కొందరు నిరంతరం కావాల్సిన దానికోసం ప్రయత్నాలు సాగిస్తూనే వుంటారు. ఏ పద్ధతిలో అన్నది ముఖ్యం. కోరిక ఉండాలి, దాన్ని నేరవేర్చుకునేందుకు కృషి జరగాలి. ఫలితం ఎలాగున్నా ప్రయత్నంలో మాత్రం ఆనందం పొందాలి. లక్ష్య సాధనలో పండుగ జరుపుకోవాలి. గమ్యం చేరుకున్నప్పుడు ఆనందం ఎలాగూ ఉంటుంది. ఒకవేళ చేరుకొకపోయిన ఆ ప్రయాణంలోని కుతూహలాన్ని పరిపూర్ణంగా అనుభవించగలగాలి. ఆట ఆడటం ఒక రకమైన ఆనందాన్ని ఇస్తే గెలుపు మరొరకమైన ఉత్సాహాన్ని నింపుతుంది.

జీవితంలో ఎదురయ్యే హెచ్చు తగ్గులు ఆటు పోట్లు జూదంగా గోచరిస్తున్నప్పుడు మనిషి చేతిలో ఏముంది అనే నిస్సహాయ స్థితిలోకి నెట్టివేసినట్లు అనిపిస్తుంది. అదృష్టం, దురదృష్టం అన్నది, ఈ జీవనక్రీడ సాగించే మనిషికి చేతులో లేదని, సంత కబీర్ సమాజానికి హెచ్చరించినాడు. ఆటలో పాల్గొనకపోతే సోమరితనం కలగడమే కాదు, సరదా కోల్పోతాడు. మనిషికి ఎప్పుడు ఏది ఏదురవుతుందో తెలియదు. జీవితం ఎలా రూపుదిద్దుకుంటుందో, ఎక్కడెక్కడ మలుపులు తిరుగుతుందో ఎవరు చెప్పలేరు. మనం చేసే మంచి పనులే మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని భావించే వారు కొందరైతే, మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని విశ్వసించేవారు మరికొందరు.

పంచభూతాత్మికమైన ఈ సృష్టిలో మానవుడు తాను కావాలనుకున్న సకల సౌఖ్యాలు పొందుతున్నాడు. తన శ్రమకు తగిన ఫలితం అందుకుంటూనే ఉన్నాడు, అయిన అతడికి సంతోషం లేదు.

సంతోషం అంటే సంతృప్తి, సంతోషం లేని ఆనందం, అది ఆనందం కాదు. ఒకవేళ ఆనందమే అని సమర్థించుకున్న అది శాశ్వతానందం కాదు. నిజానికి సంతోషమే సంపూర్ణ బలం అదే సంపూర్ణానందం.

కష్టార్జితంలో సముపార్జించింది చాలక, ఇంకా ఇంకా ఏదో కావాలన్న తపన, ఆశ, కాంక్ష, తృష్ణ మనిషిని పెడదారి పట్టిస్తున్నాయని సంతకబీర్ తన భక్తులకు మార్గదర్శకం చేసినాడు. ఈ భారతదేశం తపోభూమి. ఇచ్చట పుట్టిన ప్రతి మనిషికి, ధర్మం ప్రాణ సమానం, ధర్మాన్ని విస్మరించిన వాడికి భారతీయం అర్థం కాదు. మన సంస్కృతి, సంప్రదాయం, సదాచారం ఒంట పట్టవు. యుగయుగాలుగా మహర్షులు యోగులు, సిద్ధులు, అవధూతులు అనేక రూపాల్లో ధార్మికసుత్రాలు సిద్ధాంతాలు అందిస్తు వచ్చారు. సమయం, మాట, ఆలోచన, ఆచరణాల విలువలు తెలుసుకున్న మనిషికి వాస్తవమైన సంతోషం కచ్చితంగా లభించి తీరుతుంది. సంతోషం ఒక చోట లేనప్పుడు మరోచట దొరుకుతుంది. ఇంటికి వచ్చిన అతిథి, సజనులకు సరిపద్దు గంటి నొసగిన చాలునయ్యా స్వామి అని సంతకబీర్ ఆ రామున్ని ప్రార్థిస్తాడు. దీనికి మించిన సంపద వద్దని, సంతోషమునకు మించిన సౌఖ్యం స్వర్గంలో కూడ వుండదని సంతకబీర్ భక్తులకు బోధించినాడు. అందరం కలిసి పంచుకుందాం, కలిసి భుజిద్దాం, కలిసి నడుద్దామని కబీర్ మానవ సమాజానికి జ్ఞానం కలిగించినాడు.

సంతోషాన్ని, ఆనందాన్ని బయట నుంచి పొందాలనుకునేవాడు లౌకికుడు, దాన్ని తన లోపలనే హృదయంలో దర్శించేవాడు జ్ఞానీ. తృప్తి కలిగితే సుఖం, తృప్తి తొలిగితే దుఃఖం అని అర్థం చేసుకోవాలి. సంతోషం జీవన – వీణను పలికించే మధురానురాగం అది మన మందిరంలోనే యున్నది. ఇంతకు మించి మనకు ఇంకేం కావాలి. జీవిత ప్రయాణం ఏకాగ్రతతో జరుగాలి. ధ్యాన సాధన ద్వారా ఆనందం మరియు ఆరోగ్యం లభిస్తుంది.

ఏకాగ్రత, స్థిరచిత్తం మనం ఆశించె విజయాలను సఫలం చేస్తాయి. ఉద్రేక పూరితమైన మన భావాలు మన మనస్సును అల్లకల్లోలం చేస్తాయి.

అస్థిరమైన మనస్సు కార్యసాధనకు ఆటంకమవుతుందని గ్రహించండి. మనస్సును వశం చేసుకున్నవాడు విశ్వవిజేత అవుతాడని బుద్ధుడు బోధించిన విషయాన్ని మరిచిపోవద్దు.

సమయానుకూలంగా మనస్సును ఆధీనంలోకి తెచ్చుకోవడం కోసం "ధ్యాన సాధన" చేయాలి. అధికారం, అహం కారం మరియు మమకారం ఈ మూడు మత్తు మందు కన్నా ప్రమాదకరమైనవని తెలుసుకోవాలి. "నేను" అనే భావాన్ని వదిలిన రోజున భగవంతుడు మనకు మార్గదర్శకుడు అవుతాడు. సమాజ సహకారం లేనిది ఏ వ్యక్తి ఉన్నతుడిగా ఎదగలేడు. లక్ష్యసాధన చేసిన వ్యక్తి విజయం సాధిస్తాడు. పంచభూతాలు విశ్వమంతా వ్యాపించి విజయానికి వ్యక్తి ప్రగతికి మనస్సు సాహసంతో వశం అవుతుంది. అప్పుడే ఏకాగ్రత ద్వారా విజయ మార్గం మనకు దర్శిస్తుందని విశ్వసించాలి.

---

## (ఈస్టర్ ద్వీపము మిస్టరీ 20వ పేజీ తరువాయి..)

ప్లాస్టర్ చేయించినట్లుగా వున్నది. ఆ ప్రాంతపు గోడలు కొన్ని బుద్ధ బొమ్మలు కల్గివున్నాయి. 4వ జాతిలో కొందరు అక్కడ రక్షణ తీసుకుని వుండవచ్చు. అవి నశించకుండా రికార్డులవలె, ఋజువులు వలె వున్నాయి.

1. మొదటి బొమ్మ : అట్లాంటియన్ ప్రళయమును తట్టుకుని, నశించని రాతితో చేయబడి ఈథరియల్ మొదటి జాతికి నిదర్శనంగా వుంది.

2వది 120 అ. స్వేద బిందు జాతికి రెండవ జాతికి నిదర్శనంగా వుంది.

3వది 60 అ. మొదటి భౌతిక మానవజాతికి నిదర్శనముగా తల్లి తండ్రులకు పుట్టిన జాతిలా వున్నది.

4వది 20 నుండి 25 అ. ఈస్టర్ ద్వీపవిగ్రహాల సైజులో క్రమేణా చిన్న పరిమాణంలో వున్నది.

నమ్మినవారికి నమ్మినంత, నమ్మనివారు బ్రిటిష్ మ్యూజియంలోని ప్రత్యక్ష నిదర్శనాన్ని కూడా నమ్మరు.

# భావవ్యక్తీకరణ స్వేచ్ఛ

– జె. సత్యవతి,

సెల్ : 8050328231

దివ్యజ్ఞానసమాజము ప్రపంచము లో చాలా ప్రదేశములకు విస్తరించి యున్నది. అన్ని మతములకు చెందిన వారు, వారి వారి మతములతో ప్రత్యేకించి ఉన్న వాదనలు, బోధనలు, మరియు నమ్మకములు వదలకుండా దివ్యజ్ఞాన సమాజములో సభ్యులుగా ఉన్నారు. అందువలన, ఏ సిద్ధాంతము గానీ, ఏ అభిప్రాయముగాని ఎవరికి ఉన్నా, నేర్పబడినా, అట్టివి ఏ సభ్యునకు అంగీకరించుటకుగాని, తిరస్కరించుటకు గాని స్వేచ్ఛలేనప్పుడు, వాటికి బద్ధులు కావలసిన అవసరము లేదనే విషయా వశ్యకత నొక్కి, ఒక్కాణించవలసియున్నది. దివ్యజ్ఞాన సమాజము నిర్దేశించిన మూడు లక్ష్యముల అంగీకారమొక్కటే సభ్యునిగా జేరుటకున్న ఒకే ఒక్క షరతు. హెచ్.పి.బ్లావట్స్కీ మొదలుకొని, ఏ గురువుకు గాని, ఏ రచయితకుగాని, వారి బోధనలను, అభిప్రాయములను సభ్యుల మీద రుద్దుటకు అధికారము లేదు. ప్రతిసభ్యునకు ఏ వ్యవస్థీకృతమైన భావజాలమునైనా అనుసరించుటకు సమానహక్కు గలదు. కాని అట్టి దానిని ఇంకొకరి మీద విధించుటకు హక్కులేదు. దివ్యజ్ఞాన సమాజములో ఏ పదవి ఆశించువానికిగాని, ఓటు గల ఏ ఒక్కరికి గాని ఉన్న అభిప్రాయము లేక అనుసరించు భావజాల వ్యవస్థను బట్టి, అట్టి పదవిని పొందుటకుగాని, ఓటు హక్కు వినియోగించుటకుగాని, అనర్హత పొందజాలదు. అభిప్రాయములు లేక నమ్మకములు కలిగి వుండుట అధికారములు ఇచ్చుటకుగాని, నష్టములను కలిగించుటకుగాని తోడ్పడవు. ఇతరులకు గౌరవముగాను, ఇబ్బందికరముగా లేనట్లు ఉండే పరిధిలలో దివ్యజ్ఞాన సమాజము యొక్క ఈ మూల సిద్ధాంతములను నిర్వహించుటకు, రక్షించుటకు మరియు కార్యాచరణకు, అంతేకాకుండా స్వేచ్ఛగా భయములేకుండా భావమును కలిగి ఉండుటకుగాని అట్టి దానిని వ్యక్తపరచుటకు గాని జనరల్ కౌన్సిల్ సభ్యులు దివ్యజ్ఞాన సమాజములోని ప్రతి సభ్యునకు దృఢముగా విజ్ఞాపన చేయుచున్నారు.

# వార్తలు - విశేషాలు

**తెలుగు ఫెడరేషన్, థియోసాఫికల్ సొసైటి 174వ వార్షికోత్సవములు :**

తెలుగు ఫెడరేషన్, థియోసాఫికల్ సొసైటీ 174 వార్షికోత్సవములు, డా. అనీబెసెంట్ జన్మదిన వేడుకలు, యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్, అక్టోబర్ -1 వ తారీకున మన ప్రెసిడెంట్ కె. ఎస్.రామచంద్రరావు గారి అధ్యక్షతన గ్రాండ్‌గా చేసారు. మన ఆశయాల ప్రచారం జరగడానికి, ఇన్ఫర్మేషన్ అందరికీ అందుబాటులో వుంచడానికి తెలుగు ఫెడరేషన్, థియోసాఫికల్ సొసైటి వెబ్ సైటు ప్రారంభోత్సవం జరిగింది. మన సభ్యులు, కాబోయే సభ్యులు అందరూ www.theosophicaltelugufederation.org విరివిగా సందర్శించి ఉపయోగించుకొనవలెనని మనవి చేశారు.

**రాయలసీమ ఫెడరేషన్, థియోసాఫికల్ సొసైటి 108వ వార్షికోత్సవములు :**

రాయలసీమ ఫెడరేషన్, థియోసాఫికల్ సొసైటి 108వ వార్షికోత్సవములు, యాన్యువల్ జనరల్ బాడిమీటింగ్, అక్టోబర్ -11 వ తారీకున హైదరాబాద్ లో జరిగాయి. ఉదయం 10.00 గం. నుండి సాయంత్రం గం. 5-00 ల వరకు వివిధ కార్యక్రమాలు జరిగాయి. పూర్తి రిపోర్ట్ వచ్చే సంచికలలో వస్తుంది.

**గుంటూరు :**

శ్రీకృష్ణదివ్యజ్ఞాన సమాజంలో సెప్టెంబరు 20, 2020 (బెసెంట్ వర్ధంతి) నుండి అక్టోబరు 1, 2020 (బెసెంట్ జయంతి) వరకు బెసెంట్ ఉత్సవములు జరిగినాయి.



20వ తేదీన శ్రీ సిహెచ్.వి.ప్రసాదరావుగారు "అనిబెసెంట్" పై



21వ తేదీన శ్రీ యం.వి.వరదాచార్యులుగారు 'ధర్మ" పై



22వ తేదీన శ్రీ యం.యస్.రఘునాథ్‌గారు "మనశ్శక్తి - స్మృతి" పై



23వ తేదీన శ్రీ కె.యస్.రామచంద్రరావుగారు
"భారతదేశంలో విద్యావ్యాప్తికి అనిబెసెంట్ చేసిన కృషి" పై



24వ తేదీన శ్రీమతి యం.లక్ష్మిగారు
బెసెంట్ – జె.కె." పై



25వ తేదీన శ్రీమతి జె.సత్యవతిగారు
"బెసెంట్ – సాధనాచతుష్టయం"పై



26వ తేదీన శ్రీ కె.దుర్గారావుగారు
"ఆనందాన్వేషణ" పై



27వ తేదీన శ్రీ ఎ.సీతారామాంజనేయులుగారు
"ఉపనిషత్ విజ్ఞానం" పై



28వ తేదీన శ్రీ వై.శ్రీనివాసమూర్తిగారు
"ది సెవెన్ ప్రిన్సిపల్స్ ఆఫ్ మ్యాన్" పై



29వ తేదీన శ్రీమతి టి.అరుణకుమారిగారు
"రామాయణ రహస్యం – బెసెంట్ దర్శనం" పై



30వ తేదీన శ్రీ పి.నరేంద్రచక్రవర్తిగారు
"విశిష్ట అష్టాంగ మార్గం" పై



1వ తేదీన శ్రీ జి.వీరరాఘవరావుగారు
"మానవుడు–అతని దేహములు" పై

ప్రసంగములు చేసారు. ఈ కార్యక్రమాలు "Zoom"లో అంతర్జాలములో నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాలను సుమారు 50 మంది దివ్యజ్ఞాన సమాజముల సభ్యులు, ఇతరులు వీక్షించినారని సమాజ కార్యదర్శి దీపికకు తెలియజేశారు.

దివ్యజ్ఞానమును బాగుగ అవగాహన చేసికోవ లెనని నచో, స్థూలముగ నైన , ఆధునిక విజ్ఞాన శాస్త్ర జ్ఞాన మవస రము, విజ్ఞాన శాస్త్రము విషయములను సేకరించి వానిని గూర్చి ఒక జాబితా తయారు చేసి అటుపిమ్మట సూత్రములను కని పెట్టును. ఆవిషయముల నే, 'దివ్యజ్ఞానముజ కూడ నుపయోగించి ఇంకొక పద్ధతిలో . వానిని . సమకూర్చి ఇంచుమిం చుగా అట్టి నిశ్చయమున కేవచ్చును. ఈ రెండింటి సిద్ధాంతము లలో అప్పుడప్పుడు తేడా ఉండుటకుఁ గల కారణము విజ్ఞాన శాస్త్రము ఇప్పటికి కని పెట్టని, లేక వదిలి పెట్టిన విషయములను దివ్యజ్ఞానము యోజనలోనికి తీసికొనుటయే కాని విజ్ఞాన శాస్త్ర విషయములను సందేహించుటనలన కాదు. శాస్త్రములలోని అన్ని విషయములు ఒకేమాదిరి యున్నప్పుడు శాస్త్ర మంతయు – నొక్కటే – అయియుండును. కచ్చితమైన శాస్త్ర జ్ఞాన మే దివ్యజ్ఞానము. నిజమైన దివ్యజ్ఞానము అన్ని విషయ ములతోను అనుగుణముగానుండి ఉత్కృష్టమైన శాస్త్ర పద్ధతిలో నుండును. ప్రాణికోటి మనుగడకు సంబంధించిన సంఘటనలన్నియు పరిణామవిధానమున మూలాంశములనెడు 'భావన'ను జిజ్ఞాసులక ర్పించుటయే, ఆధునిక విజ్ఞాన శాస్త్రము నిర్వహించిన మహా కార్యము. విజ్ఞాన శాస్త్ర దృష్ట్యా పరి గోమవాదమనఁగా నేమో స్టూలముగా తెలిసికొన్న చో దివ్యజ్ఞానదృష్ట్యా దానిని సులభముగా తెలిసికోఁగలము.

మొట్ట మొదట ఓరియన్ " ( ) లోని తేజో మండలమునుగూర్చి యోజించుదము . లక్ష లాది మైళ్ల వ్యాసముకలిగి అగినిమంటలతో నిండియున్న కలగాపులగపుముద్దన లె నది కనపడును. అదిపొగవ లెనుండి బహుశ' క్తిమంతముగాను,డును. కాని, మనకు తెలిసినంత వజకు అది ఎందుకును పనికివచ్చుశక్తి మాతము కాదు. ( ) మనకు గోచరమగుచున్న తేజోమండలములలో అభ్యుదయము చెందుచున్నవి కూడ నున్నవి. ౹ు కేన్సు వెనాటిసి ' (Canes Venatici) అను తేజోమండలము ఒకే కేంద్రము చుట్టును తిరుగుచుండుటయే గాక అనేక నిర్దుష్టఖండములుగా విడిపోవుచున్నటుల కూడ

కనుపించుచున్నది .  అల్లు విడిపోయిన ఖండములు కూడ కేంద్రము చుట్టును తిరుగుచు తమచలనమును సాగించుచు మమ్ముగా ఏవో కొన్ని మూలబీజములచుట్టు కరుడుగట్టును. ఇట్టి మూలబీజము లేక బిందు వే నక్షత్రమగును.

పరిణామవిధానములోని తరువాత మెట్టు కూడ ఇట్టి రీతినే యుండునని ఊహింపవలసియున్నది. ప్రతినక్షత్ర పదా ర్థము మార్పు చెందుచు నేయుండును. దాని ఆంతరంగిక పరిస్థితిని బట్టిగాని, లేదా, దారినిపోవు నక్షత్రమ భావమువలనఁ గాని, ప్రతి నక్షత్రము కొన్ని 'సహాయ కేంద్రములను పెంపొందించు చుండును, ఆ తేజఃపదార్థ మాసహాయ కేంద్రములచుట్టు ఘనీభ వించును. అప్పుడవి నెమ్మది నెమ్మదిగా ప్రధాన నక్షత్ర కేంద్ర జముచుట్టు తిరుగు ఉపగ్రహములగును. మనకు సంబంధించిన : తార ' యగు సూర్యునివిషయములో పరిణామవిధానము నిర్వహించిన దేమిటో గుర్తునకు తెచ్చుకొందము. కేంద్ర మున సూర్యుఁడుండి, ఆయన చుట్టు నిత్యమును గ్రహములు తిరుగుచున్న ఒకళామబద్ధమైన సూర్యమండలముగా నేఁడది విరాజిల్లుచున్నది.

.

దీనితరువాత స్థితి యేమిటి ? పరిణామమింతనజకు వచ్చు సరికి, సూర్యమండలములో తేలికైన రసాయనిక మూలపదా ఘములు గోచరించినవి. ఉదజని, కర్బనితము, నతజని, ప్రాణ వాయువు, భాస్వరము, కాల్షియము, ఇనుము మొద లగునవి కూడ అందున్నవి. ఇవన్నియు నొక దానితో నిండో కటి కలియునపుడు మొదటిసారిగా జీన చైతన్యము ప్రభవిం చును. ఇప్పుడు ఈమూలపదారములో కొంత, జీనకణమగును. ఇదే ప్రధమజీన చై తన్యమున గుపాధి. తరువాత నేమిజరుగును?

. ఈజీవకణము, అనేక వర్గములుగను, మిశ్రమములుగను ఏర్పాటు చేసికొనును. అదే తరుగుల్మల తాదులుగను, తిర్య గ్జంతువులుగను రూపొందును. అది వృక్ష మగుసరికి, ఏమి జరుగునో గ్రహింతము.

ఈ జీవపదార్థములో మొదటినుండియు రెండు విధము లైన లకుణములు గోచరించుచున్నవి. మొదటిది ఆహారము తీసికొనుచు వీలై నంతవఱకు జీవించియుండవ లెన నెదురోరిక

రెండవది తనవలెనె మఱియొక వ్యక్తి నుత్పత్తి చేయవలెనను కోరిక ఈ రెండు సహజ ప్రేరణములవలనను జీవకణ మభివృద్ధి చెందును. అనఁగా దీని నిర్మాణములో సరళతపోయి క్లిష్టత ఏర్పడుచుండును. అంతరువు తరువాత నంతరువులో నిట్టి విధానమే కొనసాగి మనభూమిపై నవలేనే 'ప్రతిగహము పైన కూడ వృక్షువర్గ ముద్భవించును.